www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 10 డిసెంబర్ 2025
5
తిరుపతి

హర్షవర్ధన్‌కు ప్రపంచ రికార్డ్

ప్రజాశక్తి - క్యాంపస్

నాన్‌స్టాప్ 200 కిలోమీటర్స్ బ్లైండ్ స్కేటింగ్ మారథాన్, ఆర్టిస్టిక్, మల్టీ టాస్క్ ఓల్డ్ రికార్డ్ సాధించిన మురారి హర్షవర్ధన్‌కు శ్రీశ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ప్రపంచ రికార్డు ధృవపత్రాలను అందజేశారు. బుక్ ఆఫ్ రికార్డు ఏపీ చీఫ్ కోఆర్డినేటర్ డాక్టర్ టి.రామక్రిష్ణారెడ్డి, జీనియస్ బుక్ ఆఫ్ రికార్డు శ్రీనివాసరావు, విశ్వచంద్రారెడ్డి, వజ్ర ఓల్డ్ రికార్డు పి.హరిణి ద్వారా పతకాలను బహూకరించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ. అధికారి .ఎన్. శశిధర్, చిత్తూరు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారి. బి .ఉదయభాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలోకోచ్ జి.ప్రతాప్, శాప్ కోచ్ విజి ప్రేమ్‌నాథ్ పాల్గొన్నారు.

తిరుపతి రైల్వేస్టేషన్‌లో ప్రారంభోత్సవ కార్యక్రమం

'షిర్డీ ఎక్స్‌ప్రెస్' రాకతో పర్యాటక కనెక్టివిటి

వర్చువల్‌గా కేంద్ర మంత్రులు ప్రారంభం

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

తిరుపతి - సాయినగర్ షిర్డీ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రారంభించడం వల్ల తీర్థయాత్రలు, పర్యాటక కనెక్టివిటి పెరుగుతుందని వర్చువల్‌గా కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, సహాయ మంత్రి వి.సోమన్న జెండా ఊపి ప్రారంభించారు. రాజ్యసభ సభ్యులు ఎం.రఘునాథ్‌రెడ్డి, తిరుపతి ఎంపి డాక్టర్ మద్దిల గురుమూర్తి, కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్, పెట్టుబడుల శాఖ మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి పాల్గొన్నారు. వి.సోమన్న మాట్లాడుతూ ఈ మార్గంలో ముఖ్యమైన శివాలయం పర్లివైజ్‌నాథ్‌ను కలుపుతుందన్నారు. రాష్ట్రంలో ఇపుడు 73 అమృత్ స్టేషన్లు ఉన్నాయన్నారు. తిరుపతి పాకాల-కాట్పాడి డబ్లింగ్, గూడూరు-రేణిగుంట 3డి లైన్, నడికుడి శ్రీకాళహస్తి కొత్త లైన్, విజయవాడ-గూడూరు 3డి లైన్, ఏర్పేడు-పూడి బైపాస్ లైన్ వంటి ప్రధాన ప్రాజెక్టులు కొనసాగుతున్నాయన్నారు. మంత్రి బి.సి. జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ తిరుపతి సాయినగర్ షిర్డీ ఎక్స్‌ప్రెస్ ఈ ప్రాంతంలో ఆలయ పర్యాటకాన్ని పెంచుతుందని, యాత్రికుల ప్రయాణికులకు ప్రయోజనకరంగా ఉంటుందని అన్నారు. రెండు ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలైన తిరుపతి -సాయి నగర్ షిరిడి మధ్య నూతన వీక్లీ రైలును ప్రవేశపెట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు. వివిధ రాష్ట్రాల నుండే కాకుండా ఉత్తర ,దక్షిణ భారతదేశం నుండి కూడా చాలామంది ప్రయాణీకులు షిరిడీకి వచ్చి తిరుపతి పుణ్యక్షేత్రానికి వస్తారన్నారు. వీటన్నింటిని దష్టిలో పెట్టుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గత నెలలో కేంద్ర రైల్వే శాఖ మంత్రి వైష్ణవ్ కు తిరుపతి నుండి షిరిడికి వారానికి ఒకే రైలు తిరగడం వలన రద్దీ ఎక్కువగా ఉందని, రెండవ రైలును మంజూరు చేయాలని లేఖ రాశారన్నారు. రాబోయే కాలంలో పయాణికుల రద్దీని దష్టిలో ఉంచుకొని ప్రతిరోజు తిరుపతి నుండి షిరిడి కి రైలును నడుపుతామని రైల్వే శాఖ జీఎం చెప్పారన్నారు. దక్షిణ మధ్యప్రదేశ్ జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ స్వాగత ప్రసంగం చేశారు. స్థానిక ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ తిరుపతి నుంచి సాయి నగర్ షిరిడి మధ్య నూతన రైలు ప్రవేశ పెట్టడం ఆనందకరమన్నారు. తిరుపతి నుండి షిరిడికి వెళ్లి అనంతరం 8 గంటల పాటు రైలు షిరిడి లోనే ఉంటుందని, అంతలోపు భక్తులు షిర్డీ సాయి దర్శనం చేసుకొని తిరిగి తిరుపతికి చేరుకోవచ్చన్నారు. తిరుపతి రైల్వే ప్రయాణికుల సౌకర్యార్థం తిరుపతి రైల్వే స్టేషన్ ను ఆధునీకరిస్తున్నామన్నారు. అలాగే తిరుపతి ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ ను 500 కోట్ల రూపాయలతో అభివద్ధి చేయడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు మెంబర్ భాను ప్రకాష్ రెడ్డి, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సదాశివం రుద్రకోటి , తిరుపతి నగర డిప్యూటీ మేయర్ ఆర్ సి మునికష్ణ , యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్ పర్సన్ సుగుణమ్మ పాల్గొన్నారు.

పుణ్యక్షేత్రాలకు మరిన్ని రైళ్లు నడపాలి

పుణ్యక్షేత్రమైన తిరుపతి నుంచి దేశంలోని ప్రముఖ యాత్రా స్థలాలకు మరిన్ని రైళ్లను నేరుగా నడపాల్సిన అవసరం ఉందని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. తిరుపతి - సాయినగర్ షిర్డీ ఎక్స్ ప్రెస్ వారంలో ఒక రోజు మాత్రమే అందుబాటులో ఉండగా ఇక నుంచి వారంలో రెండు రోజులు భక్తులకు అందుబాటులో ఉంటుందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. సాయిబాబా భక్తులు తిరుగు ప్రయాణం కు అనుగుణంగా టైం మార్చినట్లు ఆయన చెప్పారు. దేశంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలకు తిరుపతి నుంచి నేరుగా రైలు సౌకర్యం కల్పిస్తే బాగుంటుందని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంకటేశ్వర్ , స్టేషన్ డైరెక్టర్ సత్యనారాయణ, ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ చక్రవర్తి పాల్గొన్నారు.

బాలాజీ రైల్వే డివిజన్ ఏర్పాటు చేయండి

బాలాజీ రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలని సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ్‌ను తిరుపతి బాలాజి డివిజన్ సాధన సమితి సభ్యులు తిరుపతి ఎమ్మెల్యే అరణి శ్రీనివాస్ ద్వారా వినతిపత్రం అందజేశారు. తిరుపతికి డివిజన్ అవశ్యకత గురించి కుప్పాల గిరిధర్ కుమార్ కన్వీనర్, తిరుపతి ఎమ్మెల్యే అరణి శ్రీనివాస్ , కలెక్టర్ వెంకటేష్, మంత్రి జనార్దన్ రెడ్డి జి.ఎంకు వివరించారు. హైదరాబాద్ నుండి గూడూరు వరకు నడుస్తున్న సింహపురి ఎక్స్‌ప్రెస్ ను తిరుపతి వరకు పొడిగించాలని, రాజధాని అమరావతి నుండి గూడూరు వరకు నడుస్తున్న ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్‌ను తిరుపతి వరకు నడపాలని కోరారు.

దైవ దర్శనాలకు వెళుతూ...

రోడ్డు ప్రమాదంలో ముగ్గురు దుర్మరణం
మృతుల్లో ఇద్దరు పోటు కార్మికులు

ప్రజాశక్తి -విజయపురం (నగరి)

తిరుత్తణికి వెళుతూ ఇద్దరు, తిరుమలకు వస్తూ ఒక్కరు రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలైన ఘటన నగరి మండలం వికెఆర్‌పురం సమీపంలోని జాతీయ రహదారిపై జరిగింది. రెండు కార్లు ఎదురెదురుగా ఢీకొన్న ప్రమాదంలో తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయ పోటులో పనిచేసే సంతానం (39), శంకర్ సుబ్రమణి (50), చెన్నై మేడంబాక్కంకు చెందిన ప్రైవేటు ఉద్యోగి అరుణ్‌కుమార్ (40) మతిచెందారు. తమిళ్‌సెల్వి (36), మదన్ (40), యశ్వంత్ (11) లకు తీవ్రగాయాలయ్యాయి. పోలీసుల కథనం మేరకు... తిరుచానూరు ఎస్‌వీపీ కాలనీలో నివాసమున్న సంతానం, శంకర్ సుబ్రమణి పద్మావతి అమ్మవారి ఆలయ పోటులో పనిచేస్తున్నారు. ప్రతి మంగళవారం ఇద్దరూ కలిసి కారులో తిరుత్తణికి వెళ్లి సుబ్రమణ్య స్వామిని దర్శించుకొని వస్తుంటారు. తిరుత్తణికి కారులో బయలు దేరగా చెన్నైకి చెందిన అరుణ్‌కుమార్ కుటుంబ సభ్యులతో తిరుమల వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడానికి కారులో బయలుదేరారు. ఈ రెండుకార్లు వీకేఆర్ పురం వద్ద ఎదురెదురుగా ఢీకొనడంతో నుజ్జునుజ్జు అయ్యాయి. మతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం నగరి ఏరియా ఆస్పత్రికి తరలించారు. క్షతగాత్రులకు ఏరియా ఆస్పత్రిలో ప్రాథమిక వైద్యచికిత్స అందించి ఉన్నత వైద్యసేవల నిమిత్తం చెన్నై తాంబరంలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. ఎస్పీ తుషార్‌డూడీ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ప్రమాదానికి కారణాలను సీఐని అడిగారు. కారు నడిపినవారు సీటు బెల్టు వేసుకున్నారా, కార్‌లో ఉన్న బెలూన్ ఓపెన్ అయ్యిందా, ఇక్కడ ఉన్న పరిసరాల్లో సీసీ కెమెరాలు ఏమైనా ఉన్నాయా అని ఎస్పీ ఆరా తీశారు. అంతేకాకుండా జరిగిన ప్రమాదానికి ఫిట్నెస్ ఎవరిని పెట్టారని అడిగారు. ఈ రోడ్డు ప్రమాదం ఎలా జరిగిందని క్షుణ్ణంగా పరిశీలించి నివేదిక పంపమన్నారు. అందుకు నగరి ఇన్స్పెక్టర్ పక్కనే పొలంలో పనిచేస్తున్న రైతులను విట్నెస్ గా పెట్టామన్నారు.

సంతానం

శంకర్ సుబ్రమణి

అరుణ్‌కుమార్

తిరుమలలో విస్తృతంగా అభిప్రాయ సేకరణ

ప్రజాశక్తి - తిరుమల

టీటీడీ సేవల నాణ్యతను మరింత మెరుగుపరచడానికి ఉద్దేశించి భక్తుల నుండి విలువైన అభిప్రాయాన్ని సేకరించేందుకు వివిధ రకాల ఫీడ్‌బ్యాక్ సర్వేలను టీటీడీ ప్రారంభించింది. రాష్ట్రంలోని ఆలయాల్లో భక్తులకు అందిస్తున్న సేవలపై ఎప్పటికప్పుడు అభిప్రాయాలు సేకరించి మరింత మెరుగుపరిచేందుకు కషి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు టీటీడీ ఐవీఆర్‌ఎస్, వాట్సాప్, శ్రీవారి సేవకుల ద్వారా భక్తుల నుండి ఎప్పటికప్పుడు అభిప్రాయాలను సేకరిస్తోంది. ఈ సర్వే ద్వారా భక్తులు తిరుమల యాత్ర పూర్తి అనుభవం, అన్న ప్రసాదం, కళ్యాణ కట్ట, శ్రీవారి ఆలయం, వసతి, లగేజ్ కౌంటర్ మరియు ప్రైవేట్ హెూటళ్ల ధరలపై మొత్తం 17 ప్రశ్నలపై తమ అభిప్రాయాలను వ్యక్తపరచవచ్చు. తిరుమల, తిరుపతిలో పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్‌లను మొబైల్‌తో స్కాన్ చేస్తే (వాట్సాప్ నెం: 9399399399) టీటీడీ అభిప్రాయ సేకరణ పేజీ ఓపెన్ అవుతుంది. ఇక్కడ భక్తులు తమ పేరు, విభాగం (అన్నప్రసాదం, శుభ్రత, కల్యాణకట్ట, లడ్డూ ప్రసాదం, లగేజీ, దర్శన అనుభవం, క్యూలైన్, గదులు మొదలైనవి)ను ఎంచుకోవాలి. ఈ సర్వేలో శ్రీవారి సేవకులూ పాల్గొన్నారు.

సాంప్రదాయ వైద్యాన్ని అభివృద్ధి చేసుకోవాలి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

ప్రపంచవ్యాప్తంగా భారతదేశ సాంప్రదాయ వైద్యానికి గుర్తింపు లభిస్తోందని, ప్రపంచ ఆరోగ్య సంస్థ రెండవసారి భారతదేశంలో సాంప్రదాయ వైద్యంపై 120కు పైగా దేశాలలో సాంప్రదాయ వైద్యాన్ని కొనసాగిస్తూ, పరిశోధనలు చేసే వారితో న్యూఢిల్లీ వేదికగా డిసెంబర్ 17 నుండి 19వ తేదీ వరకు గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తోందని స్విమ్స్ ఆయుష్ విభాగం ఇన్చార్జి డాక్టర్ కె.సామ్రాజ్ తెలిపారు. మంగళవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సాంప్రదాయ వైద్యాన్ని అభివృద్ధి చేసుకోవాలనే లక్ష్యంతో భారతదేశ ప్రభుత్వం, మినిస్ట్రీ ఆఫ్ ఆయుష్ సంయుక్తంగా ఎన్నో కార్యక్రమాలను నిర్వహిస్తున్నారన్నారు. ముఖ్యంగా అశ్వగంధ మూలిక ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో చూపుతున్న పరిణామాలు, ఆయుష్ ఎక్స్పో, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా సాంప్రదాయ వైద్యంలో తీసుకువచ్చిన నూతన ఒరవడులు వంటి అంశాలపై 20 కాన్ఫరెన్స్ హాల్స్ వేదికలుగా దేశ విదేశాల నుండి వచ్చే ప్రతినిధులతో ఉపన్యాసాలు ఉంటాయన్నారు. 2023లో డబ్ల్యూహెచ్ఓ సాంప్రదాయ వైద్యంపై గ్లోబల్ సమ్మిట్ ను భారత్ లోనే నిర్వహించారని, 2025లను భారతదేశంలోని నిర్వహించడం గర్వకారణం అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో తమిళ్ సెల్వం, సుందర వదనన్, అనిల్ పాల్గొన్నారు.

అందుబాటు ధరల్లో అల్లోపతి మందులు: ఎంఎల్‌ఎ

ప్రజాశక్తి - తిరుపతి సిటి

రుయా ఆస్పత్రి ఆవరణలో మంగళవారం ఉదయం డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ సహాయ సంచాలకుల నూతన కార్యాలయాన్ని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా 11 ఆఫీస్ బిల్డింగ్ లను, రెండు రీజనల్ డ్రగ్ టెస్టింగ్ లేబరేటరీస్ అమరావతి సచివాలం నుంచి రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వ సహకార పథకం కింద 81.60 లక్షలతో రుయా ఆస్పత్రి లో ఏడి ఆఫీసు ను ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. ప్రజా ఆరోగ్యంకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ ఛైర్పర్సన్ సుగుణమ్మ, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ పాల్గొన్నారు.

సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష ఏల..? : యుటిఎఫ్

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

డీఎస్సీ ద్వారా ఎంపికై ఇప్పటికే సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ పరీక్షను నిర్వహించాలని భావించడం సబబు కాదనీ, దీనిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రివ్యూ పిటిషన్ వేయాలని యుటిఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక శ్రీకాళహస్తి తహశీల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ రద్దు చేయాలంటూ నిరసన తెలిపారు. సుప్రీమ్ తీర్పు కారణంగా రాష్ట్రవ్యాప్తంగా దాదాపు లక్ష మంది సర్వీస్ ఉపాధ్యాయుల భవితవ్యం ప్రమాదంలో పడే అవకాశం ఉందని జిల్లా కోశాధికారి కే మోహన్ బాబు విచారం వ్యక్తం చేశారు. సర్వీసు ఉపాధ్యాయులుగా ఎంతో అనుభవం, శిక్షణ పొందిన వారికి టెట్ నిర్వహించాలని చెప్పడం అవివేకమని అభిప్రాయపడ్డారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం లో రివ్యూ పిటిషన్ వేయాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా కార్యదర్శులు వై విజయశ్రీ, హేమాంబరధరరావు, వెంకట కష్ణయ్య, సూర్యప్రకాష్, సీనియర్ నాయకులు శ్రీనివాసులు, దక్షిణామూర్తి, శివ కుమార్, దీపిక, మునయ్య, భక్తవత్సలం తదితరులు పాల్గొన్నారు.

సంస్కృత వర్సిటీలో కీచకులు అరెస్టు

ప్రజాశక్తి - క్యాంపస్ (తిరుపతి జిల్లా)

తిరుపతి జాతీయ సంస్కృత వర్సిటీలో బిఎడ్ మొదటి సంవత్సరం చదువుతున్న ఒడిసా రాష్ట్రానికి చెందిన 27 ఏళ్ల యువతిపై జరిగిన అత్యంత ఘోర సంఘటనపై తిరుపతి పోలీసులు కఠిన చర్యలు తీసుకున్నారు. అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న డాక్టర్ లక్ష్మణ్‌కుమార్ తన పదవిని దుర్వినియోగం చేస్తూ విద్యార్థిని ప్రలోభపెట్టి, లైంగిక దాడి చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. అదే విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఉన్న ఎ.శేఖర్‌రెడ్డి ఈ ఘటనకు సంబంధించి ఫొటోలు,వ ఈడియోలు తీసినట్లు తెలిసింది. ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో విడుదల చేస్తామని బెదిరిస్తూ బాధితురాలిని శారీరకంగా, మానసికంగా వేధించినట్లు తేలింది.సంస్కృత యూనివర్శిటీ రిజిస్ట్రార్ ఫిర్యాదు మేరకు వెస్ట్ స్టేషన్‌లో క్రైం నంబర్ 183/2025, యుఎస్ 75(1), 77, 79, ఆర్/డబ్ల్యు 3(5), బిఎన్ఎస్ ప్రకారం కేసు నమోదు చేశారు. దర్యాప్తులో భాగంగా ఇన్‌స్పెక్టర్ వి.మురళీమోహన్‌రావు ఆధ్వర్యంలో బృందం బాధితురాలి స్వగ్రామానికి వెళ్లి ఆమె వాంగ్మూలాన్ని రికార్డు చేశారు. బాధితురాలి వివరణ ఆధారంగా కేసులో అదనంగా సెక్షన్లు 63, 68 బిఎన్ఎస్ చేర్చారు. ముద్దాయిలుగా ఉన్న డాక్టర్ లక్ష్మణ్‌కుమార్, డాక్టర్ ఎ.శేఖర్‌రెడ్డిలను మంగళవారం సాయంత్రం ఆరు గంటలకు అరెస్టు చేశారు. మహిళల భద్రత, రక్షణ పట్ల తిరుపతి జిల్లా పోలీసు శాఖ ఎటువంటి రాజీపడదని స్పష్టం చేశారు.

బస్ షెల్టర్ నిర్మాణానికి తిరుపతి ఎంపీ నిధులు మంజూరు

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

కోట, వాకాడు, చిట్టమూరు మండలాలకు ప్రధాన అనుసంధాన కేంద్రంగా ఉన్న కోట క్రాస్ రోడ్ వద్ద బస్ షెల్టర్ నిర్మాణానికి తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి రూ.5 లక్షలను తన కోటా కింద నిధులు మంజూరు చేశారు. గతంలో రోడ్డు విస్తరణలో భాగంగా బస్ షెల్టర్‌ను తొలగించారు. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. తొలగించిన బస్ షెల్టర్ తిరిగి నిర్మించేందుకు చర్యలు తీసుకోకపోవడంతో రోడ్డు మీదే నిలబడి గంటల తరబడి బస్సుల కోసం ఎదురుచూడాల్సి దుస్థితి, మూడు మండలాలకు వెళ్లే కూడలి కావడంతో ఎప్పుడూ రద్దీ ఎక్కువగా ఉంటుందని సమస్య తీవ్రతను స్థానిక ప్రజలు, నాయకుల ద్వారా తెలుసుకున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గూడూరు నియోజకవర్గ సమన్వయకర్త, ఎమ్మెల్సీ మేరిగ మురళి బస్ షెల్టర్ నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తికి విజ్ఞప్తి చేశారు. దీనిపై తిరుపతి ఎంపీ వెంటనే స్పందించారు. ఈ మేరకు నిధులు కేటాయిస్తున్నట్లు అధికారిక ఉత్తర్వులు జారీ అయ్యాయి.

అభయ క్షేత్రంలో సేవా కార్యక్రమాలు

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

మాజీ సీఎం, వైసీపీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి సతీమణి వై ఎస్ భారతి రెడ్డి పుట్టినరోజు సందర్భంగా తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి సతీమణి నవ్యా కిరణ్ రేణిగుంటలోని అభయక్షేత్రంలో మంగళవారం పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడ ఆశ్రయం పొందుతున్న వారితో కలిసి కేక్ కట్ చేసారు. అందరికీ భోజనం ఏర్పాటు చేసి తన స్వహస్తాలతో వడ్డించారు. అనంతరం వారికి పండ్లు పంపిణీ చేసి సంతోషాన్ని వ్యక్తం చేశారు. అభయ క్షేత్రానికి అవసరమైన నిత్యవసర సరుకులు అందజేశారు.

శ్రీవారి ట్రస్టులకు రూ.కోటి విరాళం

ప్రజాశక్తి -తిరుమల

తిరుమల శ్రీవారి ట్రస్టులకు చెన్నై ఈ రోడ్‌కు చెందిన సౌమ్య కోటి రూపాయలు చెక్కులను టిటిడి అదనపు ఈఓ వెంకయ్య చౌదరికి అందజేశారు. ఈ విరాళాలు నిత్యాన్నప్రసాదం ట్రస్ట్ 50లక్షలు, ప్రాణదానం ట్రస్టుకు 50లక్షలు వేరు...వేరుగా చెక్కులను దాతలు ఇచ్చారు. తిరుపతి టిడిపి నేతలు కోడూరుబాలసుబ్రమణ్యం పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలు తొలగించండి : కమిషనర్

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

నగరంలోని పలు ప్రాంతాల్లో డ్రైనేజి కాలువలు, రోడ్లపై నిర్మించిన నిర్మాణాలను, మెట్లను తొలగించాలని కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారం వేదికలో ప్రజల నుండి వచ్చిన పిర్యాదుల మేరకు మంగళవారం ఉదయం లక్ష్మీపురం, జయనగర్, మునిసిపల్ ప్రైమరీ స్కూల్ తదితర ప్రాంతాలను అధికారులతో కలసి పరిశీలించారు. కమిషనర్ వెంట మున్సిపల్ ఇంజినీర్ తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ లు రాజు, లలిత, శిల్ప ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో చేరాలని విస్తృత ప్రచారం

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

మున్సిపల్ ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులు చేరాలని 27వ డివిజన్ కార్పొరేటర్ నరసింహ ఆచారి మంగళవారం ఇంటింటా కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ 25వ వార్డులోని మున్సిపల్ స్కూళ్లలో విద్యార్థుల శాతం తగ్గిపోతుందన్న ఆందోళనతో సోమవారం కార్పొరేటర్ నరసింహ ఆచారి ఆధ్వర్యంలో సచివాలయం సిబ్బంది, స్కూలు ఉపాధ్యాయులు అందరూ కలిసి ప్రతి ఇంటికి వెళ్లి మున్సిపల్ స్కూల్స్ గొప్పతనాన్ని వివరిస్తూ కరపత్రాలను పంచిపెట్టారు. కొంతమంది విద్యార్థులు ప్రభుత్వ స్కూల్స్‌లో చేరడానికి సంసిద్ధత వ్యక్తం చేశారని నరసింహాచారి తెలిపారు.

దివాకర్‌రెడ్డిని కలిసిన హాకీ క్రీడాకారులు

తిరుపతి టౌన్ : తుడా చైర్మన్, తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ డాలర్స్ దివాకర్ రెడ్డిని తిరుపతి ఎస్వీ ఆర్ట్స్ కాలేజీకి చెందిన సుశీల నేషనల్స్ హాకీ క్రీడాకారిణి తన జట్టుతో కలిసి తుడా కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. తనకు,తన తోటి క్రీడాకారులకు తోడ్పాటు అందించాలని కోరగా, సానుకూలంగా స్పందించిన తుడా చైర్మన్ హాకీ కిట్టు అందిస్తున్నట్లు తెలిపారు .

'స్పోర్ట్స్‌డే'కు ఆహ్వానం

రేణిగుంట మండలం తుకివాకం దగ్గర ఈ నెల 13 వ తేదీన పొడార్ ఇంటర్నేషనల్ స్కూల్ లో నిర్వహించే స్పోర్ట్స్ డే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని స్కూల్ ప్రతినిధులు తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ డాలర్స్ దివాకర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు.

రేణిగుంట విద్యార్థులకు జెవివి అభినందనలు

ప్రజాశక్తి-రేణిగుంట

తి ర ు ప తి లో జరిగిన తిరుపతి జిల్లా నాల్గవ చిల్డ్రన్స్ ఫెస్టివల్‌లో బహుమతులు పొందిన ణిగుంట బాలుర పాఠశాల విద్యార్థులను జనవిజ్ఞాన వేదిక అధ్యక్ష కార్యదర్శులు అల్లాబకష్ , కుప్పుస్వామి, హెచ్చెం శంకరి అభినందించారు. కుప్పుస్వామి మాట్లాడుతూ సైన్స్ ఫెయిర్ జూనియర్ విభాగంలో భువన్, మహ్మద్ అరీఫ్లాలు రెండో స్థానం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో జెవివి సీనియర్ నాయకులు ఓ.వెంకటరమణ పాల్గొన్నారు.

ఘనంగా కృష్ణమూర్తి తేజ ఛారిటీస్ ఫౌండేషన్ డే వేడుకలు

ప్రజాశక్తి -తిరుపతి సిటి

తిరుపతి- రేణిగుంట మార్గమధ్యంలో గల చదలవాడ విద్యాసంస్థల్లో మంగళవారం ఉదయం సివిఎస్ కష్ణమూర్తి తేజ చారిటీస్ ఫౌండేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ చదలవాడ కష్ణమూర్తి, శ్రీనివాస్ తేజ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి, కేక్ కట్ చేసి, ఫౌండేషన్ డే కార్యక్రమం వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ చదలవాడ కృష్ణమూర్తి మాట్లాడుతూ, ఇంత అద్భుతమైన విద్యా సంస్థలను ఇక్కడ నెలకొల్పడానికి ఎంతోమంది అధికార, అనధికార ప్రముఖులు తోడ్పాటునందించారని తెలియజేశారు. కృష్ణతేజ విద్యా సంస్థల్లో విద్యాభ్యాసం చేయడం వల్ల విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు వస్తుందని అన్నారు. కో చెర్మన్ వరుణ్ సాయి మాట్లాడుతూ ఫౌండేషన్ డే నిర్వహించుకోవడం చాలా ప్రాధాన్యత సంతరించుకుందని, విద్యా సంస్థల్లో బోధించే ఉపాధ్యాయులకు, విభాగాధిపతులకు తమ సహకారం నిరంతరం ఉంటుందని తెలియజేశారు. విద్యా సంస్థల్లో పనిచేస్తున్న డ్రైవర్లకు, పరిశుభ్రంగా ఉంచుతున్న సిబ్బందికి చీరలు, వస్త్రాలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో సివిఎస్ కష్ణమూర్తి తేజ చారిటీస్ ఫౌండేషన్ ట్రస్టీలు సుమలత, కవిత, వరుణ్ సాయి, సాహితీ, రంగనాథం పాల్గొన్నారు.

నారాయణ పాఠశాల విద్యార్థుల క్రీడా ప్రతిభ

ప్రజాశక్తి- పుత్తూరు టౌన్ :శ్రీనివాసమంగాపురం, నారాయణ పాఠశాలలో నారాయణ ప్రీమియర్ లీగ్ పేరుతో మంగళవారం క్రీడా పోటీలు నిర్వహించారు. ఇందులో తిరుపతి, చిత్తూరు,మదనపల్లి, వేలూరు జిల్లాలకు చెందిన 25 బ్రాంచీల నారాయణ పాఠశాల విద్యార్థులు 10వేల మంది విద్యార్థినీ, విద్యార్థులు దాదాపు 970 గేమ్స్‌లో పాల్గొన్నారు. ఈ సంబరాల్లో పుత్తూరు పాఠశాల నుండి 175 మంది విద్యార్థులు పాల్గొని 9 గేమ్స్‌లో అత్యధిక పతకాలు సాధించారు. ఈ క్రీడల ముగింపు కార్యక్రమంలో ఎన్‌టివి రామకుమార్ తిరుమల డిఎస్‌పి వి.జి ఓలి ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో నారాయణ పాఠశాల డి.జి.యం కొండలరావు మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో మానసిక ఉల్లాసాన్ని కలుగజేస్తాయన్నారు. విజేతలకు ట్రోఫీస్, మెడల్స్, సర్టిఫికేట్స్ అందజేసారు. ఈ కార్యక్రమంలో కాలేజీ కోర్ డీన్ ఏఎస్ఆర్, ఏజిఎం ఏ.శ్రీనివాసులు, రవీంద్ర, ఫణి కుమార్, ఆర్ఐ కిరణ్ కుమార్, ప్రిన్సిపాల్ ఉషారాణి, కోఆర్డినేటర్ సుదర్శన్, ఏఓ రాజేష్, అకాడమిక్‌డీన్, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

విశ్వంలో నవోదయ నమూనా ప్రవేశ పరీక్ష

ప్రజాశక్తి - క్యాంపస్ : తిరుపతి స్థానిక వరదరాజ నగర్, విశ్వం విద్యా సంస్థలలో గురువారం ఉదయం 10:00 గంటలకు జవహర్ నవోదయ విద్యాలయ 2026 ఉచిత నమూనా ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు విశ్వం విద్యాసంస్థల అధినేత, కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎన్. విశ్వనాథరెడ్డి తెలిపారు. 6వ తరగతి ప్రవేశానికి జాతీయస్థాయిలో 13వ తేదీన నిర్వహించు ప్రవేశ పరీక్షకు అనుగుణంగా ఈ నమూనా పరీక్ష నిర్వహించబడుతుందని వెల్లడించారు. ఈ నమూనా పరీక్ష ద్వారా విద్యార్థులు ప్రధాన పరీక్షకు సంసిద్ధం కావడంతో పాటు సబ్జెక్ట్ పరంగా లోపాలను సరిదిద్దుకోవడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. పరీక్షకు ఎలాంటి ప్రవేశ రుసుము చెల్లించిన అవసరం లేదన్నారు. నమూనా పరీక్షకు హాజరయే విద్యార్థులు హాల్ టికెట్ (అడ్మిట్ కార్డ్) జిరాక్స్ కాపీని వెంట తీసుకురావాలని పేర్కొన్నారు. మరిన్ని వివరాల కోసం 8688888802 / 9399976999 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చన్నారు.

భూ సేకరణకు సర్వే

ప్రజాశక్తి - ఓజిలి: తిరుపతి జిల్లా, ఓజిలి మండలం, కొత్తపేట, పున్నేపల్లి గ్రామలలో మంగళవారం విసిఐసి రోడ్డు నిర్మాణ నిమిత్తం భూసేకరణకు అవార్డు ఎంక్వైరీ నిర్వహించారు. ఈ భూసేకరణ కార్యక్రమానికి పర్యవేక్షణాధికారిగా డిఏఓ రవి కుమార్ వ్యవహరించారు. ఎమ్మార్వో పద్మావతి సమక్షంలో రెవెన్యూ అధికారుల సహాయంతో రైతుల పాసు పుస్తకాలను, సర్వే నంబర్లను వన్‌బి అడంగల్‌ను పరిశీలించి, రైతుల అభ్యంతరాలను తెలుసుకున్నారు. వారి వద్ద నుండి పది నుండి 9 ఎకరాల 30 సెంట్లు పరిశీలించి భూసేకరణ చేశారు.

యూటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక ఏకగ్రీవం

ప్రజాశక్తి - చంద్రగిరి: చంద్రగిరి మండల యూటీఎఫ్ కార్యవర్గాన్ని ఏకగ్రీవకంగా ఎన్నుకున్నారు. మంగళవారం చంద్రగిరిలో యూటీఎఫ్ సమావేశం నిర్వహించారు. కమిటీ ఎన్నికల అధికారిగా యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి పద్మజ వ్యవహరించారు. యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాలరెడ్డి, జిల్లా గౌరవాధ్యక్షులు దండు రామచంద్రయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నిర్మల, రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎస్ నాయుడు, సమక్షంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈకార్యవర్గంలో యూటీఎఫ్ మండలాధ్యక్షుడుగా పి.రాజేంద్రప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా ఆర్ధనంజయ, గౌరవాధ్యక్షులు కె.రామిరెడ్డి, సహ అధ్యక్షులు లక్ష్మి, వెంకయ్య, కోశాధికారిగా డి.శ్రీరాములు, సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా నూతన కార్యవర్గం మాట్లాడుతూ మండలంలోని ఉపాధ్యాయుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తమవంతు పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

అటకెక్కుతున్న బాబు కేసులు : నేదురుమల్లి

ప్రజాశక్తి - వెంకటగిరి : సీఎం చంద్రబాబుపై ఉన్న కేసులను గోప్యంగా, విచారణాధికారి ఎవరో తెలియనివ్వకుండా సాక్షుల నుండి తప్పుడు వాంగ్మూలాలను సేకరించి నీరు గార్చే పనిలో ఉన్నారని వెంకటగిరి నియోజకవర్గ వైసిపి ఇంచార్జ్ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. మంగళవారం ఆయన తన నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుపానుతో వెంకటగిరి ప్రాంతంలో చేనేతలు ఉపాధి కోల్పోయారని, వారిని ఆదుకునేందుకు జిల్లా కలెక్టర్ కూడా వివరాలు సేకరించాలని సూచించిన నేపథ్యంలో వారికి తక్షణమే ప్రభుత్వం సాయం అందించాలన్నారు. రాష్ట్ర ప్రజల ఆరోగ్యం కోసం చేసింది ఎక్కడా లేనివిధంగా ఒకేసారి 8,500 కోట్ల బడ్జెట్‌తో 17 మెడికల్ కాలేజీలను అప్పటి సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీసుకొస్తే వాటిని ప్రైవేటు పరం చేసేందుకు ప్రస్తుత ప్రభుత్వం పి పి పి విధానం అంటూ బిడ్‌కు సంబంధించిన విధివిధానాలను గోప్యంగా ఉంచుతూ తన వారికే కట్టబెట్టే కుట్రలు చేస్తున్నారని తెలిపారు. మళ్లీ జగన్ ప్రభుత్వం వచ్చిన వెంటనే వాటిని రద్దుచేసి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకొస్తుందని వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రకటించడం పట్ల ప్రజల్లో హర్షం వ్యక్తమవుతుందన్నారు.

చెర్లోపల్లి మాస్టర్ ప్లాన్ రోడ్డు పరిశీలన

ప్రజాశక్తి - తిరుపతి టౌన్ : తిరుపతి అభివృద్ధిలో భాగంగా నాయుడుపేట - బెంగళూరు జాతీయ రహదారి పక్కనుమాత ఆలయం నుంచి చెర్లోపల్లి జంక్షన్ మీదుగా నిర్మిస్తున్న 200 అడుగుల మాస్టర్ ప్లాన్ రోడ్డును తుడా చైర్మన్ టిటిడి ఎక్స్ అఫిషియో మెంబర్ డాలర్స్ దివాకర్ రెడ్డి మంగళవారం పరిశీలించారు. మాస్టర్ ప్లాన్ రోడ్డు నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోయిన స్థానికులతో చర్చించి, టిడిఆర్ బాండ్స్ ద్వారా నష్టం పరిహారం ఇవ్వనున్నట్లు తెలిపారు. అధికారులు ఆయనకు రోడ్డు నిర్మాణ పనులలో పాటిస్తున్న నాణ్యత ప్రమాణాలను వివరించారు. రోడ్డుకు ఇరువైపుల సుందరీకరణ పనులు,సెంట్రల్ లైటింగ్, ఫుట్ పాత్, వాకింగ్ ట్రాక్ వంటివి చేపట్టి స్థానిక ప్రజల అవసరాలకి అనుగుణంగా తీర్చిదిద్దాలని అధికారులను, నిర్మాణ సంస్థ ప్రతినిధులను తుడా చైర్మన్ ఆదేశించారు. భవిష్యత్తు అవసరాలకు అనుకూలంగా ఈ మాస్టర్ ప్లాన్ రోడ్డు మారుతుందని, తిరుమలకు వెళ్ళే భక్తులకు ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ని స్థానికులు,కూటమి నాయకులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు,స్థానిక కూటమి నాయకులు,స్థానికులు పాల్గొన్నారు.

ముంపు బాధితులకు పరిహారం పెంచాలి : సిపిఎం

ప్రజాశక్తి - కేవిబి పురం: కెవిబి పురం మండలంలో నవంబర్ 6వతేదీన రాయల చెరువు కట్ట తెగి వరద ముంపుకు గురైన కళత్తూరు దళితులకు ప్రభుత్వం ఇచ్చే 10 వేలు పరిహారం చాలదని, కనీసం 50 వేల రూపాయలు చెల్లించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, సత్యవేడు నియోజకవర్గ కార్యదర్శి దాసరి జనార్ధన్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ప్రభుత్వం తరపున పరిహారాన్ని రేషన్ కార్డు కలిగిన కుటుంబానికి పదివేల రూపాయలు వంతున పరిహారం ప్రకటించారని, ప్రతి ఇంటిలో కనీసం లక్ష రూపాయలకు పైగా విలువైన ఎలక్ట్రానిక్ పరికరాలు టీవీలు, ఫ్రిజ్‌లు, వాషింగ్ మిషన్ లు ఇతర నిత్యావసర వస్తువులు సర్వస్వం కొట్టుకుపోయాయని తెలిపారు. పరిహారం కనీసం 50 వేల రూపాయలు ప్రతి కుటుంబానికి ఇవ్వాలని జనార్ధన్ విజ్ఞప్తి చేశారు. ఆవులు, గేదెలు, గొర్రెలు, మేకలు 900 పైగాచనిపోతే అధికారులు కేవలం 625 మాత్రమే చనిపోయినట్టు వాటికి మాత్రమే పరిహారం ప్రకటించడం దారుణమన్నారు. వ్యవసాయ భూములు ఇసుకమేట వేసినవి 1050 ఎకరాలు, నీటి ప్రవాహానికి కోతకు గురైనవి కేవలం 287 ఎకరాలని అధికారులు లెక్కలు తేల్చారని ఈ లెక్క సరికాదని జనార్ధన్ తెలిపారు. పాతపాలెం, ఎస్ఎల్ పురం, ఓళ్లూరు, కళత్తూరు గ్రామాలలోని రైతులకు చెందిన సుమారు 2000 ఎకరాలకు పైగా ఇసుక మేటలు వేసి, వరద ప్రవాహానికి కోతకు గురైనటివి ఉన్నాయని తెలిపారు. సాగునీటి బావులు, బోర్లు, విద్యుత్తు స్టార్ట్ లు, మోటర్లు, పైపులు, డ్రిప్ ఇరిగేషన్ పైపులు లాంటివి కొట్టుకుపోయి రైతులకు తీవ్ర నష్టం జరిగిందన్నారు. దళితులకు నివాస, సాగుభూమి సౌకర్యాలు కల్పించేందుకు కలెక్టర్ చొరవ తీసుకోవాలని కోరారు. రైతు కుటుంబాలకు 2 ఎకరాల చొప్పున సాగు భూమి, 5 సెంట్లు ఇంటి స్థలం, ఇల్లు నిర్మాణానికి 5 లక్షల రూపాయలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

మహిళలు ఆదర్శ సమాఖ్యలుగా రూపొందాలి

ప్రజాశక్తి - బుచ్చినాయుడుకండ్రిగ: బుచ్చినాయుడు కండ్రిగ, వెలుగు కార్యాలయంలో ఆదర్శ గ్రామం, మండల సమాఖ్యలు ఏవిధంగా ఉండాలనే అంశంపై మండల సమాఖ్య కార్యనిర్వాహక కమిటీ సభ్యులకు 4 రోజుల శిక్షణా కార్యక్రమం మంగళవారం ప్రారంభమయింది. ఏపీయం మునెయ్య మాట్లాడుతూ వెలుగు కార్యక్రమంతో మహిళలు విజయాలు సాధించారని తెలిపారు. ఆదర్శ గ్రామ ఏర్పాటుకు ఏవిధంగా ముందుకు సాగాలనే విషయాలపై శిక్షణ కొనసాగుతుందని తెలియజేశారు. ఇందులో భాగంగా మంగళవారం పేదరికాన్నా అధిగమించాలంటే ఏమి చేయాలో తెలిపారు. ప్రతి గ్రామం ఉజ్వల మందార బృందావన గ్రామాలుగా అభివృద్ధి చెందాలని నామకరణం చేశారు. ఈ కార్యక్రమంలో సీసీలు వెంకటరత్నం, జీవ, వీరజిన్న, అకౌంటెంట్‌లు హిమగిరిజ, శిరీష, మండల సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - రామచంద్రాపురం: స్వయం సహాయక సంఘాలను సమర్ధవంతంగా నిర్వహించి, ఆదర్శ గ్రామ సమాఖ్యలుగా తీర్చిదిద్దాలని డిఆర్డిఏ పిడి టిఎన్ శోభన్ బాబు సూచించారు. మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో మండల, గ్రామ సమాఖ్యల కార్యనిర్వాహక సభ్యులకు నాలుగు రోజుల శిక్షణ మంగళవారంతో ముగిసింది. ఈ కార్యక్రమానికి పిడి టిఎన్ శోభన్ బాబు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల సభ్యుల అవసరాలకు అనుగుణంగా సకాలంలో రుణాలు మంజూరు చేస్తామన్నారు. ప్రకృతి వ్యవసాయం, పాడి, మత్స్య, కుటీర పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం ప్రోత్సహం అందిస్తుందని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏటీఎం గురుమూర్తి, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు పార్వతమ్మ, సుధాకర్, అరుణ, మండల సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే విజయశ్రీ సేవలు ప్రశంసనీయం

ప్రజాశక్తి - నాయుడుపేట : సూళ్లూరుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ నియోజకవర్గంలో చేపడుతున్న ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు, పేదలకు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని టిడిపి నాయకులు కొనియాడారు. మంగళవారం టిడిపి కార్యాలయంలో ఏర్పాటుచేసిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ రాష్ట్రానికి సీఎం చంద్రబాబు నాయుడు సేవలు ఎంత అవసరమో నియోజకవర్గానికి నెలవల విజయశ్రీ కూడా అంతే అవసరమని స్పష్టం చేశారు. నెలవల విజయశ్రీ అతి చిన్న వయసులోనే ఆమె వృత్తికి సంబంధంలేని రాజకీయాలలోకి వచ్చి ఎమ్మెల్యే అయిన అనతి కాలంలోనే ఇంత గొప్ప పేరు సంపాదించుకో గలగడం అందరికీ సాధ్యమయ్యే పని కాదన్నారు. ఆమె కృషితో నియోజకవర్గంలో ఎన్నో ఏళ్ల నుంచి ఆగిపోయిన పనులు విజయవంతంగా పూర్తయ్యాయని తెలిపారు. గత నెల 15 తేదీ దాదాపుగా 70 లక్షల రూపాయలకు పైగా సీఎం రిలీఫ్ ఫండ్‌గా అందించిన ఆమె మళ్లీ నెల రోజులు గడవక ముందే ఈరోజు 63 కుటుంబాలకు దాదాపు 45 లక్షల రూపాయల చెక్కులను అందివ్వడం అందరికీ సాధ్యమయ్యే విషయం కాదన్నారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, నాయుడుపేట పట్టణ టిడిపి అధ్యక్షుడు ఎస్కే రఫీ, నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ నాయుడుపేట ఏఎంసి చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్, టిడిపి నాయకులు కందల కృష్ణారెడ్డి, మైలారి రాజశేఖర్, అవధానం సుధీర్, ఎస్ఏ జ్యువలరీ పొట్లపూడి రాజేష్, ముండెం బాబు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

పద్మావతి ఉన్నత పాఠశాలలో 'టెక్ టూల్'

ప్రజాశక్తి - చంద్రగిరి: చంద్రగిరి, పద్మావతి ఉన్నత పాఠశాలలో టెక్‌టూల్ కార్యక్రమంలో భాగంగా డివిజనల్ స్థాయి పరిశీలనకు, రెండు రోజుల శిక్షణ అభ్యాసం సాఫీగా పూర్తయింది. ఈ శిక్షణలో ఎర్రవారి పాలెం, పాకాల, చిన్నగొట్టిగల్లు, చంద్రగిరి మండలాల నుండి ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కోర్స్ డైరెక్టర్‌గా కె.భాస్కర్‌బాబు శిక్షణ కార్యాచరణను విజయవంతంగా నిర్వహించారు. చివరి రోజు శిక్షణ కార్యక్రమంలో ఎస్.లలిత కుమారి, ఎంఈఓ, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు వెంకటరమణారెడ్డి పాల్గొని ఉపాధ్యాయులకు పాఠశాలను సందర్శించి ఆన్లైన్ విధి విధానాలపై సూచనలు అందించారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి - నాయుడుపేట: వాహన దారులందరూ వాహన చట్టాలను అనుసరించి వాహనాలు నడపాలని డిఎస్పి చెంచు బాబు పేర్కొన్నారు. తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు ఆదేశాల మేరకు, నాయుడుపేట డిఎస్పి చెంచుబాబు సిఐ బాబిల ఆధ్వర్యంలో మంగళవారం నాయుడుపేట పట్టణంలో వాహన భద్రతపై కార్యక్రమాలు చేపట్టారు. డిఎస్పి చెంచు బాబు ఆధ్వర్యంలో, సీఐ బాబీ సిబ్బందితో కలసి నాయుడుపేట గడియారం సెంటర్ వద్ద వాహనాల తనిఖీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీచైతన్య స్కూల్ వ్యాన్ డ్రైవర్ మద్యం సేవించి రావడంతో అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశామని డీఎస్పీ చెంచుబాబు తెలిపారు.

పాడి పశువుల ఆరోగ్య సంరక్షణే లక్ష్యం

ప్రజాశక్తి - రామచంద్రపురం: గ్రామాలలో పాడి రైతుల సంక్షేమం, పాడి పశువుల ఆరోగ్య సంరక్షణే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తున్నదని రాష్ట్ర సూక్ష్మ మధ్య చిన్న తరహా పరిశ్రమల డైరెక్టర్ ఎం చిన్నబాబు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని సి రామాపురంలో గోకుల మిషన్‌లో భాగంగా ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి పరిశ్రమ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం గోకులం షెడ్లు, (పశువుల వసతి గృహాలు) మంజూరు చేస్తుందని పేర్కొన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో పశు వైద్యాధికారులు డాక్టర్ జయ కిషోర్, డాక్టర్ భువనేశ్వరి, వరజ కుమారీలు, 55 పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్స నిర్వహించారు. పిడుదల నివారణ కోసం మందులను పశువులపై స్ప్రే చేయించారు. 30 దూడలకు నట్టల నివారణకు చికిత్స నిర్వహించి మందులు అందజేశారు. ఈ ఉచిత పశు వైద్య శిబిరంలో స్థానిక టిడిపి నాయకులు కే నరసింహారెడ్డి, రామిరెడ్డి, పశు వైద్యశాల సిబ్బంది సురేంద్ర, నీలిమ పృధ్వి సురేంద్ర పాడి రైతులు పాల్గొన్నారు.

టీటీడీ షాపింగ్ కాంప్లెక్స్‌లో సమస్యలు పరిష్కరించండి

ప్రజాశక్తి - తిరుపతి (మంగళం) : టీటీడీ ఆధ్వర్యంలో నిర్వహింపబడుతున్న శ్రీదేవి కాంప్లెక్స్, ఎస్వీ కాంప్లెక్స్, పురందరదాస్ కాంప్లెక్స్, డిఆర్ మహల్ కాంప్లెక్సలలో సమస్యలను పరిష్కరించాలని షాపింగ్ కాంప్లెక్స్ అసోసియేషన్ నాయకులు మంగళవారం టిటిడి బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డికి వివరించారు. స్థానిక శ్రీదేవి కాంప్లెక్స్ వద్ద భాను ప్రకాష్ రెడ్డికి దుకాణాల పేర్లు మార్పు, స్థిర అద్దె, మౌలిక వసతులు, భద్రతా సమస్య, ప్రహరీ గోడ వంటి అంశాలకు సంబంధించి సమస్యలు పరిష్కరించాలని కోరారు. గత ప్రభుత్వ హాయంలో పేర్లు మార్పు వగైరాల కోసం జీవోలు విడుదలయ్యాయని, వాటిని తిరుమలకు మాత్రమే అమలు చేశారని చెప్పారు. తిరుపతిలో ఉన్న షాపింగ్ కాంప్లెక్స్‌లకు సంబంధించి రెవిన్యూ, విజిలెన్స్ సర్వే జరిగిన పేర్లు మార్పు ప్రక్రియ జరగలేదన్నారు. స్పందించిన భాను ప్రకాష్ రెడ్డి తిరుపతిలోని షాపింగ్ కాంప్లెక్స్ దుకాణదారులు ఎదుర్కొంటున్న సమస్యలను వినతి రూపంలో ఇస్తే ఈ నెల 16వ తేదీన జరిగే బోర్డు సమావేశంలో చర్చించి దుకాణ యజమానులకు, కొనుగోలుదారులకు తగిన న్యాయం చేసే విధంగా కృషి చేస్తానన్నారు.

ప్రైవేటు పెత్తనం దేశానికే నష్టం : బియ్యపు మధుసూధన్ రెడ్డి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : ప్రభుత్వ రంగ వ్యవస్థలను ప్రైవేట్ చేతుల్లో పెడితే దేశానికే ప్రమాదమనీ, దాన్ని ఇండిగో నిరూపించిందని శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈ తరహాలోనే రాష్ట్రంలోని 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటుకు కట్టబెట్టి వైద్య విద్యను పేదలకు దూరం చేశారన్నారు. స్థానిక వైసీపీ కార్యాలయంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా శ్రీకాళహస్తి నియోజక వర్గంలో చేపట్టిన సంతకాల సేకరణపై మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. 66 వేల మంది మెడికల్ కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాలు చేశారన్నారు. అంబేద్కర్ ఆశయాలు కఅంబేద్కర్ ఆశయాలకనుగుణంగా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మెడికల్ కళాశాలలో కట్టిస్తే చంద్రబాబు ప్రైవేటుకు అమ్మేయడం ఎంతవరకు సబబో ప్రజలు ఆలోచించాలని సూచించారు.

12న ధర్నాను విజయవంతం చేయండి

ప్రజాశక్తి - వెంకటగిరి టౌన్: ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం ఐసిడిఎస్ వెంకటగిరి ప్రాజెక్ట్, సిడిపిఓకి అంగన్వాడీల సమస్యలతో కూడిన వినతి పత్రం అందచేశారు. బంగారుపేట ప్రాంతంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు వడ్డిపల్లి చెంగయ్య, ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ కార్యదర్శి స్వరూపారాణి ప్రాజెక్టు అధ్యక్షులు ప్రసన్నలు మాట్లాడుతూ అంగన్వాడీలకు డిపార్ట్మెంట్ ఉద్యోగుల మాదిరిగా, డిఎ ఉండదన్నారు. డిఎ రాని స్కీం కార్మికులకు రెండు సంవత్సరాలకు ఒకసారి వేతనాలు పెంచాలన్నారు. కానీ ఐదు సంవత్సరములు దాటినప్పటికీ వేతనాలు పెంచకుండా ప్రభుత్వాలు కాలక్షేపం చేస్తున్నాయన్నారు. అంగన్వాడీల వేతనాలు పెంచాలని కోరుతూ 12వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద ఆందోళన చేపట్టాలని యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపునివ్వడం జరిగిందన్నారు. అంగన్వాడి సిబ్బంది ఈ ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. అంగన్వాడీల వివిధ డిమాండ్లను నెరవేర్చాలని, లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

వెహికల్ ఫిట్నెస్ సెంటర్ పుత్తూరుకు తీసుకురండి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పుత్తూరులోని వెహికల్ ఫిట్నెస్ సెంటర్‌ను తిరిగి ఇక్కడే ఏర్పాటు చేయించేందుకు తక్షణ చర్యలు తీసుకుంటానని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హామీ ఇచ్చారని, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పోతుగుంట విజయ్ బాబు తెలిపారు. ఇటీవలి కాలంలో పుత్తూరు మోటారు వాహన తనిఖీ కార్యాలయం వద్ద ఉన్న ఫిట్నెస్ సెంటర్ బంగారుపాళెంకు తరలించడంతో వాహన యజమానులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఈ అంశాన్ని మంగళవారం మంత్రి రాంప్రసాద్ రెడ్డికి ఫోన్ ద్వారా వివరించగా, వెంటనే పుత్తూరులోనే ఫిట్నెస్ సెంటర్‌ను పునరుద్ధరించే చర్యలు ప్రారంభిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ విషయమై తిరుపతిలో జిల్లా రవాణా శాఖ అధికారి మురళీ మోహన్‌కు వినతి పత్రం అందజేశారు. పుత్తూరులో ఫిట్నెస్ సెంటర్ ఉన్న సమయంలో స్థానిక ప్రాంతంలోని బస్సులు, స్కూల్-కాలేజీ వాహనాలు, లారీలు, ట్రాక్టర్లు అన్నీ ఇక్కడే సర్టిఫికెట్ పొందుతుండేదని ఆయన గుర్తుచేశారు. ప్రస్తుతం ఫిట్నెస్ సర్టిఫికెట్ కోసం పుత్తూరు నుంచి సుమారు 100 కి.మీ, విజయపురం నుంచి దాదాపు 150 కి.మీ దూరంలో ఉన్న బంగారుపాళెంకు వెళ్లాల్సి రావడం వాహన యజమానులకు కష్టమవుతోందన్నారు. ప్రజా సమస్యలను దృష్టిలో ఉంచుకొని వాహన ఫిట్నెస్ సెంటర్‌ను పుత్తూరుకు మార్చాలని విజయ్ బాబు విజ్ఞప్తి చేశారు.

ఘనంగా ప్రత్యేక ప్రతిభావంతుల దినోత్సవం

ప్రజాశక్తి -తడ : తడ మండలం, తడకండ్రిగ పాఠశాల, భవిత కేంద్రంలో మంగళవారం ప్రత్యేక ప్రతిభావంతుల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యా శాఖాధికారులు కే జే వేములు , కే మల్లిఖార్జున రావు, తడ జెడ్ పి హెచ్ యస్ తడ క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు హరిత, తెలుగు ఉపాధ్యాయుడు యస్ చెంగయ్య పాల్గొన్నారు. పిల్లలకు స్వీట్స్, గిఫ్ట్‌లు పంపిణీ చేశారు. ఐఈఆర్‌పి ఉపాధ్యాయులు కల్పన, ప్రియాంకలు పిల్లల విషయంలో బాగా తర్ఫీదు ఇస్తున్నారని కార్యక్రమానికి హాజరైన పెద్దలు కొనియాడారు. తరువాత పిల్లలకు, తల్లిదండ్రులకు భోజనాలు ఏర్పాటు చేశారు.

హద్దులు మీరితే చట్టపరమైన చర్యలు

ఏకలవ్య గురుకుల పాఠశాలలో తనిఖీలు నిర్వహిస్తున్న ఐటిడిఏ ఇంచార్జ్ సుజాత

ప్రజాశక్తి - ఓజిలి: విద్యార్థిని, విద్యార్థులపై బోధన సిబ్బంది చేయి చేసుకుని, ఆయుధాలతో దండించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని నెల్లూరు జిల్లా ఐటిడిఏ ఇంచార్జ్ సుజాత హెచ్చరించారు. మంగళవారం ఓజిలి మండల పరిధి, వాకాటి వారి కండ్రిగ గ్రామ పరిధిలోని ఆదర్శ ఏకలవ్య గురుకులంలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఆదివారం కళాశాలలోని వైస్ ప్రిన్సిపాల్ అరుణ్ ఆవేశంతో గురుకులంలోని పలువురు విద్యార్థులను ప్లాస్టిక్ పైపుతో తీవ్రంగా కొట్టి గాయపరిచిన సంఘటన సంచలనంగా మారింది. వెంటనే సంబంధిత అధికారులు చర్యలు చేపట్టి అతడిని సస్పెండ్ చేశారు. ఐటిడిఏ ఇంచార్జ్ సుజాత గురుకులం ఉపాధ్యాయులతో మంగళవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ సహనం, ఓర్పు నైపుణ్యం కలిగి ఉండి, విద్యార్థుల మానసిక పరిపక్వతను దృష్టిలో ఉంచుకొని, పిల్లలకు కొత్త నడవడికలో వారికి భవిష్యత్తు పట్ల అవగాహన కల్పించాలని, విద్యార్థులను కొట్టడం, ఆయుధాలతో దాడి చేయడం వంటి చర్యలు పునరావృతం కాకూడదని హెచ్చరించారు. ఇలాంటి చర్యలు పునరావృతమైతే ఉపేక్షించబోమన్నారు. పిల్లలతో కూడా మధ్యాహ్న భోజన ఆహార పదార్థాలను రుచి చూసి తెలుసుకున్నారు. అపరిశుభ్రంగా ఉన్న చుట్టు ప్రక్క పరిసరాలను శుభ్రపరచాలని సూచించారు. మెనూ ప్రకారమే ఆహార పదార్థాలు వడ్డించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఏఎంఓ శాంత కుమారి, ప్రిన్సిపాల్ పవన్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బయోమెట్రిక్ తప్పనిసరి

ప్రజాశక్తి - చిన్నగొట్టిగల్లు: గ్రామ సచివాలయం సిబ్బంది నిర్దేశిత సమయం ప్రకారం బయోమెట్రిక్ అటెండెన్స్ వేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎ.గిడ్డయ్య, డిప్యూటీ ఎంపిడిఓ జిఎస్‌డబ్ల్యూఎస్ అధికారి యన్.మురళి సచివాలయాల సిబ్బందికి సూచించారు. ప్రతిరోజూ ఉదయం 9.30 నుండి 10.30 లోపల, సాయంత్రం 5 నుండి 6 లోపల ఖచ్చితంగా బయోమెట్రిక్ అటెండెన్స్ వేయాలన్నారు. అదే విధంగా ప్రభుత్వం ఆదేశిస్తున్న సర్వేలను అందరూ విధిగా పూర్తి చేయవలసిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ అధికారి సతీష్ కుమార్, జూనియర్ సహాయకులు నాగేశ్వర్ రెడ్డి, మండల సిబ్బంది వెంకటేశ్వర రెడ్డి, భాను పాల్గొన్నారు

శ్రీకాళహస్తి ఆర్టీసీకి ఫస్ట్ ఎయిడ్ కిట్లు పంపిణీ

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి ఆర్టీసీ డిపో పరిధిలో ఉన్న 108 బస్సులకు తిరుపతికి చెందిన డిబిఆర్ అండ్ ఎస్కె ఆసుపత్రి ఆధ్వర్యంలో ఫస్ట్ ఎయిడ్ మెడికల్ కిట్లను మంగళవారం పంపిణీ చేశారు. రోడ్డు ప్రమాదాల దృష్ట్యా స్వల్పంగా గాయపడే ప్రయాణికులకు ఈ మెడికల్ కిట్లు ఉపయోగకరంగా ఉంటాయని డిబీఆర్ ఆసుపత్రి సిబ్బంది తెలియజేశారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు వివరించారు. డిపో మేనేజర్ రేవతి, అసిస్టెంట్ మేనేజర్ చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ పరీక్షలు వాయిదా వదంతులు నమ్మొద్దు

ప్రజాశక్తి - క్యాంపస్ :శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం పరిధిలో డిసెంబరు 10 నుంచి జరుగనున్న డిగ్రీ మూడవ, అయిదవ సెమిస్టర్ పరీక్షలు యథావిధిగా జరుగుతాయని, 9వ తేదీన జరగవలసిన పరీక్ష మాత్రమే 14వ తేదీకి వాయిదా పడిందని తెలిపారు. కొందరు కావాలనే పరీక్షలు వాయిదా పడ్డాయని సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని, వదంతులు నమ్మొద్దని తెలిపారు. అసత్యాలను ప్రచారం చేస్తున్న వారిపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

మహిళ మెడలో గొలుసు చోరీ .. 48 గంటల్లోనే రికవరీ

ప్రజాశక్తి -తిరుపతి సిటీ : తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెరిమోళ్ళపల్లి సమీపంలో మహిళ మల్లిక మెడలో గొలుసు లాక్కొని ఆటోలో నుండి కిందకు తోసేసిన విషయం తెలిసిందే. కేసు నమోదు చేసిన తిరుపతి రూరల్ పోలీసులు ప్రత్యేక టీంలుగా ఏర్పడి 48 గంటలలోపే నిందితులను గుర్తించి అరెస్టు చేశారు. సంబంధించిన వివరాలను రూరల్ సీఐ చిన్న గోవిందు మంగళవారం విలేకరులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతి రూరల్‌కు చెందిన మల్లికా (50) ఆటో కోసం వేచి ఉండగా, రైల్వే కోడూరు శ్రీరామ్ నగర్ కు చెందిన కే.జయకష్ణ, ఎం.శిరీష, పుల్లంపేట మండలం కొట్టలపల్లికి చెందిన ఎల్. వినీల ముగ్గురు కలిసి బలవంతంగా ఆటోలో ఎక్కించుకుని, మహిళను కత్తులతో బెదిరించి, ఆమె మెడలోని బంగారు గొలుసు లాక్కొని, ఆటోలో నుంచి కిందికి తోసేసి పారిపోయారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టిన పోలీసులు, నిందితులను మంగళవారం చాకచాక్యంగా అదుపులోకి తీసుకున్నారు. వారు వద్ద నుంచి 24 గ్రాముల బంగారు చైను, కత్తులు, ఆటో స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

క్రైం న్యూస్

గుర్తు తెలియని వాహనం ఢీ.. వ్యక్తి మృతి

ప్రజాశక్తి - తడ: తడ మండలం, నేషనల్ హైవేపై చైతన్య మెస్ సమీపాన గుర్తు తెలియని వాహనం ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు తడ పోలీసులు తెలిపారు. మృతుడు బ్లూ, తెలుపు గడుల చొక్కా ధరించి వున్నాడన్నారు. పోస్ట్ మార్టం నిమిత్తం సూళ్లూరుపేట ప్రభుత్వ హాస్పిటల్‌కి తరలించామని తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఆచూకి తెలిసిన వారు తడ పోలీసు వారిని సంప్రదించాలని కోరారు.

హత్య కేసులో నిందితులకు రిమాండ్

ప్రజాశక్తి - వరదయ్యపాలెం: అనుమానాస్పద స్థితిలో హరి అనే వ్యక్తి మృతి చెందిన కేసులో నలుగురు నిందితుల ను పోలీసులు అదుపు లోకి తీసుకున్నారు. మంగళవారం సిఐ మురళి నాయుడు విలేకరుల తో మాట్లాడుతూ హత్యకు ఉపయోగించిన ఆయుధాలను, నలుగురి ముద్దాయిలను అరెస్ట్ చేసినట్లు తెలిపలరు. హత్యకు గురైన హరి అదే గ్రామానికి చెందిన మరో ఇద్దరు యువకుల మధ్య జరిగిన గొడవలో కక్ష పెంచుకున్న అతని స్నేహితులు చెన్నైకి చెందిన మరో ఇద్దరితో కలిసి హత్యకు పాల్పడ్డారని విచారణలో తేలిందని సీఐ తెలిపారు. వారి వద్ద నుండి హత్యకు ఉపయోగించిన రాయి, రాడ్డుతో పాటు సెల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకుని నలుగురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఎర్రచందనం దుంగలు స్వాధీనం

ప్రజాశక్తి - తిరుపతి (మంగళం) : మామండూరు వద్ద చేపట్టిన వాహన తనిఖీల్లో ఎనిమిది ఎర్రచందనం దుంగలను, రవాణాకు ఉపయోగించిన కారును స్వాధీనం చేసుకుని, ఇద్దరు స్మగ్లర్లను అరెస్టు చేసినట్లు టాస్క్‌ఫోర్స్ పోలీసులు తెలిపారు. టాస్క్ ఫోర్స్ హెడ్ సుబ్బారాయుడు కార్యాచరణ మేరకు టాస్క్ ఫోర్స్ ఎస్పీ శ్రీనివాస్ అధ్వర్యంలో, ఎఎస్పీ కులశేఖర్ పర్యవేక్షణలో డీఎస్పీ ఎండీ షరీఫ్ మార్గ నిర్దేశకత్వంలో, ఆర్ఐ సాయి గిరిధర్‌కు చెందిన ఆర్ఎస్ఐ వినోద్ కుమార్, ఎఆర్ఎస్ఐ ఈశ్వరరెడ్డి టీమ్ సోమవారం నుంచి మామండూరు అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టారు. మంగళవారం ఉదయం రైల్వే కోడూరు-రేణిగుంట రోడ్డులో ప్రకృతి బాట వద్ద వాహనాల తనిఖీ చేపట్టారు. ఉదయం 7గంటల సమయంలో వేగంగా వచ్చిన ఒక కారు, టాస్క్ ఫోర్సు పోలీసులను చూసి కొద్ది దూరంలో ఆపేశారు. అనుమానం వచ్చిన టాస్క్ ఫోర్సు సిబ్బంది కారును సమీపించారు. దీంతో కారులోని ఇద్దరు వ్యక్తులు పారిపోడానికి ప్రయత్నించారు. వెంబడించిన సిబ్బంది వారిని పట్టుకున్నారు. కారులో తనిఖీ చేయగా అందులో 8ఎర్రచందనం దుంగలు కనిపించాయి. దీంతో స్మగ్లర్లను అరెస్టు చేసి, దుంగలు, కారుతో సహా తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్‌కు తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ట్రాన్స్‌ఫార్మర్‌ను ఢీకొన్న కారు

ప్రజాశక్తి - పాకాల: మండల పరిధిలోని తోటపల్లి వద్ద ఓ కారు రోడ్డు ప్రక్కన వున్న ట్రాన్సార్మర్‌ను ఢీకొని నుజ్జునుజ్జయింది. వివరాల్లోకి వెళితే తిరుపతి జిల్లా, పాకాల మండలం, తోటపల్లి జాతీయ రహదారిపై మంగళవారం సాయంత్రం చిత్తూరు నుంచి తిరుపతికి వెళుతున్న కారు అదుపుతప్పి పక్కనే ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను ఢీ కొట్టింది. ఈ ఘటనలో కారు ముందుభాగం బాగా దెబ్బతినింది. విషయం తెలుసుకున్న పాకాల పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కారులో ప్రయాణిస్తున్న వారి వివరాలు తెలియాల్సిఉంది.

ఆటో, బైకు ఢీకొని మహిళ మృతి

ప్రజాశక్తి -కోట : కోట మండలం, చిట్టేడు సమీపంలో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓషన్ టెక్నాలజీ (ఎన్ఐఓటి) కార్యాలయం సమీపంలో బైక్, ఆటో ఢీకొని లావణ్య అనే మహిళ అక్కడకే మృతి చెందింది. వివరాల్లోకి వెళితే, కోట మండలం, గూడలి అరుంధతి వాడకు చెందిన ధనరాసి మల్లిఖార్జున్, లావణ్య దంపతులు బైక్‌లో గూడూరుకు వెళతుండగా విద్యానగర్‌కు చెందిన అబ్బాస్ గూడూరు నుండి విద్యానగర్‌కు ఆటోలో వస్తూ బైకును ఢీకొనడం జరిగింది. ఈ ప్రమాదంలో లావణ్య (30) అక్కడకక్కడే మృతి చెందింది. మల్లికార్జున్ తీవ్ర గాయాల పాలవడంతో నెల్లూరు, అపోలో ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న గూడూరు డిఎస్పి గీతా కుమారి, వాకాడు సిఐ హుస్సేన్ భాష, కోట ఎస్సై పవన్ కుమార్‌లు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని కోట ఎస్సై పవన్ కుమార్ తెలిపారు. లావణ్య మృతదేహాన్ని పంచనామా నిమిత్తం కోట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ప్రభుత్వ ఆసుపత్రుల తనిఖీ

ప్రజాశక్తి - వెంకటగిరి టౌన్: వెంకటగిరి, బంగారుపేట పీహెచ్‌సీ సెంటర్‌ను మంగళవారం ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఆఖస్మికంగా తనిఖీ చేశారు. ఓపీ, మందుల గది, రక్తపరీక్షల విభాగం, ప్రసూతి వార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన వైద్యులకు పలుసూచనలు చేశారు. అనంతరం రోగులతో మాట్లాడి ఆసుపత్రి వసతులు, వైద్య సేవలపై ఆరా తీశారు.

ప్రజాశకి - బాలాయపల్లి : బాలాయపల్లి పీహెచ్‌సిని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలపై వైద్యాధికారి లిఖితను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో ఉరుస్తున్న గదులను పరిశీలించారు. సిబ్బంది కొరతతో అదనపు విధులు నిర్వహించాల్సి వస్తుందని సిబ్బంది ఎమ్మెల్యే దృష్టికి తీసువెళ్లారు. దీంతో అయన డీఎం అండ్ హెచ్‌ఓతో మాట్లాడి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

వైద్య శిబిరానికి స్పందన

ప్రజాశక్తి- శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి రూరల్ మండలం, ఎగువ వీధి గ్రామంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, ఎగువవీధి శాఖ, తిరుపతి అగర్వాల్ కంటి ఆసుపత్రి సంయుక్తంగా మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. బ్యాంకు రీజినల్ మేనేజర్ పి.ప్రకాశ్ రత్న బాబు శిబిరాన్ని ప్రారంభించారు.

BEFORE THE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL-cum-V ADDITIONAL DISTRICT JUDGE TIRUPATI
M.V.O.P.NO. 62 OF 2024
1. M.Padma W/o Late M.Masthan Raju
2. M.Ravali, Sister of M. Sai Kumar
....Petitioners
J. Krishnaiah and 2 others. ...Respondents
NOTICE TO RESPONDENT NO.2
Elangovan, S/o.Dayalan, Hindu, Owner of the Bus bearing No. AP 03 TF 0978, residing at D.No. 10-97A, Rama Rao Colany, Puttur, Puttur, Cell No. 9841587512.
Sir,
Please, TAKE NOTICE that the Accident O.P. was filed by the Petitioners and the same has been posted on 22-12-2025 for your appearance. Please attend on that day before the above said court by 10.30 a.m., and file your objections if any. Otherwise the matter will be decided Exparte.
Sd/-V. SUDHAKAR
Advocate for Petitioners
Cell. No. 9393605963.

విద్యార్థుల మేధస్సు మెరుగుపడాలి

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని అన్ని పాఠశాలల్లో వంద రోజుల్లో విద్యార్థుల మేదస్సు మెరుగుపడాలని మండల విద్యాశాఖ అధికారి ముని సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. రోజువారీ ప్రణాళిక ప్రకారం ప్రతిరోజూ ఉదయం ఒక పాఠ్యాంశంపై రెమిడియల్ తరగతులు, మిగిలిన గంటల్లో ప్రధాన సబ్జెక్టులపై దృష్టితో ఏకాగ్రత పెంచుకోవాలని రెండవ మండల విద్యాశాఖ అధికారి ఆవల ముని సుబ్రహ్మణ్యం తెలిపారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం పదో తరగతి విద్యార్థులకు వందరోజుల కార్యశరణ ప్రణాళికలో భాగంగా హిందీ పరీక్ష రెండవ మండల విద్యాశాఖ అధికారి పరిశీలించారు. పదో తరగతి పరీక్షలు ఉత్తమ ఫలితాలు సాధించడానికి ఈ సాధన సహాయపడుతుందన్నారు.

ఉపాధ్యాయులకు ఆటల పోటీలు

ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ: గత నెలలో తుపాను కారణంగా వాయిదా పడ్డ ఉపాధ్యాయుల ఆటల పోటీలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మండల ఎంపీడీవో వెంకటరత్నమ్మ పాల్గొన్నారు. ఉపాధ్యాయులకు క్రికెట్, అలాగే ఉపాధ్యాయనీలకు త్రో బాల్ పోటీలు నిర్వహించినట్లు మండల విద్యాశాఖ అధికారులు రవీంద్రనాథ్, ములుసుబ్రహ్మణ్యంలు తెలిపారు. విజేతలు డివిజనల్ స్థాయి జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయిలో పోటీల్లో తెలియజేశారు.

భూసార పరీక్షలపై అవగాహన

ప్రజాశక్తి- వి కోట: పాఠశాలస్థాయిలో విద్యార్థులకు వ్యవసాయం, భూసార పరీక్షలపై అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. స్థానిక బాలికల ఉన్నత పాఠశాల ప్రాంగణంలో జిల్లా వనరుల కేంద్రం చిత్తూరు, వ్యవసాయశాఖ వీకోట వారు సమన్వయంతో పాఠశాల విద్యార్థినులతో హెడ్మాస్టర్ టీచర్ల ఆధ్వ ర్యంలో భూసార పరీక్షల ఆవశ్యకత, భూసార ప్రాధాన్యత అంశా లను పిల్లలకు అవగాహన, శిక్షణ కార్యక్రమం నిర్వహిం చారు. మొక్కలకు ప్రధాన మూలకాలు ఆవశ్యకత నత్రజని భాస్వరం పొటాషియం సూక్ష్మ పోషకాలు వాటి లభ్యత వివరాలు అది లోపిస్తే నివారణ చర్యలు, భూ సంరక్షణ ఆవశ్యకత విద్యార్థి నులకు మండల వ్యవసాయ అధికారి అప్పోజి వివరించారు. డి.ఆర్.సి ఏవో మాధవి మాట్లాడుతూ మట్టి నమూనాలు సేకరణ విధానం ఏ స్థాయిలో లవణ సాంద్రత, కర్బన శాతం ఉంటే నేల ఆరోగ్యం బాగుంటుందని పిల్లలు తమ తల్లిదండ్రులకు తెలియజేయవలసిందిగా సూచించారు. అదేవిధంగా భూసారాన్ని జీలుగా, జనము వంటి పచ్చిరొట్టె ఎరువులు వేసి సాధారణ స్థితికి తీసుకురావాలని తెలిపారు. రాబోయే వ్యవసాయంలో సేంద్రియ పద్ధతిలో సాగుచేయడం తద్వారా మానవాళి ఆరోగ్యానికి భూ ఆరోగ్యానికి మంచిదని తెలియజేశారు.

నేటి నుంచి జాతర వేడుకలు

ప్రజాశక్తి- కార్వేటినగరం: కార్వేటినగరంలోని శ్రీబంగారమ్మ కార్తీక మాసం నాలుగవ మంగళవారం భక్తులకు చందనం అలంకరణలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారిని సుగంధ ద్రవ్యాలతో అభిషేకించి పట్టువస్త్ర, సుగంధ భరిత పుష్పమాలికలు, విశేష ఆభరణాలతో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.

ఏటీఎంఏ పథకం అమలు వివరాలు కోరిన ఎంపీ

ప్రజాశక్తి - తిరుపతి సిటీ : లోక్‌సభలో ఏటీఎంఏ పథకం అమలు, నిధుల కేటాయింపు, వినియోగం, రైతులకు అందించిన ప్రయోజనాలపై తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి అడిగిన ప్రశ్నకు కేంద్ర వ్యవసాయ శాఖ సమగ్ర వివరాలు వెల్లడించింది. గత మూడు సంవత్సరాల్లో ఆంధ్రప్రదేశ్‌కు ఏటీఎంఏ కింద రూ. 43.74 కోట్లు కేటాయించగా, రాష్ట్రం అధిక భాగం నిధులను వినియోగించినట్లు కేంద్రం తెలిపింది. తిరుపతి జిల్లాకు ఈ కాలంలో రూ. 7.24 లక్షలు కేటాయించగా, అవన్నీ పూర్తిగా వినియోగించారని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా శిక్షణా కార్యక్రమాలు, రైతు ప్రదర్శనలు, ఎక్స్‌పోజర్ విజిట్లు, కిసాన్ మేళాలు, ఫార్మ్ స్కూల్స్ ద్వారా లక్షలాది మంది రైతులకు అవగాహన అందించగా, తిరుపతి జిల్లాలో 200కి పైగా కార్యక్రమాలు నిర్వహించి 7,800 మందికి పైగా రైతులను చేర్చుకున్నట్లు కేంద్రం తెలిపింది. ఈ సమాధానం పట్ల అసంతృప్తి వ్యక్తం చేసిన ఎంపీ గురుమూర్తి, నిధులు కేటాయించినప్పటికీ రైతుల పెరుగుతున్న అవసరాలకు నిధులు సరిపోవడం లేదని కేంద్ర మంత్రికి లేఖ రాశారు. రైతుల శిక్షణ దినాల పెంపు, రైతు సమూహాలను బలపరచడం, ఎఫ్‌పీవో అభివృద్ధి, వాతావరణ అనుకూల వ్యవసాయం, పంట తర్వాత నిర్వహణ వంటి కీలక రంగాల్లో ఇంకా బలోపేతం అవసరమని ఈ లేఖలో కోరారు. కేంద్రం నిర్వహించిన ప్రభావ అధ్యయనంలో కూడా ఈ అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాలని, ఏటీఎంఏ కార్యకలాపాలను విస్తరించేందుకు అదనపు నిధులు, మార్గదర్శకాలు జారీ చేయాలని కేంద్రాన్ని కోరారు. ఏటీఎంఏ బలోపేతంతో ఏపీ రైతుల అవగాహన, ఉత్పాదకత, ఆదాయ అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని ఎంపీ తెలిపారు.

ఎన్ఎస్ఎస్ విద్యార్థినుల శ్రమదానం

ప్రజాశక్తి - చంద్రగిరి: చంద్రగిరి మండలం, శానంబట్లలో పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, హోంసైన్స్ విభాగానికి చెందిన ఎన్.ఎస్.ఎస్ యూనిట్-17 ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎస్.శాంతిశ్రీ ఆధ్వర్యంలో ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు ప్రత్యేక శిబిరాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా మంగళవారం గ్రామంలో ఉన్న వ్యర్థపదార్థాలను, ప్లాస్టిక్ పదార్థాలను, ఇతర చెత్తను తొలగించారు. ఆ తరువాత కళాజాత కళాకారులుచే స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని ఉద్దేశించి శానంబట్ల గ్రామ ప్రజలకు పరిసరాల పరిశుభ్రత, ప్లాస్టిక్ నిషేధం, అంటువ్యాధుల నుండి సంరక్షణ మొదలగు వాటిగురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎస్.హరిత, ఇతర సిబ్బంది, గ్రామ ప్రజలు , ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

శాస్త్రీయ కార్యక్రమాలకు యస్వీయూ విసి నాయకత్వం

ప్రజాశక్తి - క్యాంపస్ : యస్వీయు ఉపకులపతి ఆచార్య టాటా నరసింగరావు, ఐఐయం, ఎటియం-2025లో భాగంగా ఐఐటి హైదరాబాద్‌లో నిర్వహించనున్న అడ్వాన్స్‌డ్ మెటీరియల్స్ అండ్ క్రిటికల్ మినరల్స్‌పై ఒక రోజు అంతర్జాతీయ సదస్సుకు హాజరయ్యారు. ఈ సమావేశంలో ప్రసంగించిన ఆచార్య నరసింగరావు, ఆంధ్రప్రదేశ్‌లో కీలకమైన ఖనిజాల ఎక్కువగా వున్నాయని తెలిపారు. క్రిటికల్ మినరల్స్, సంబంధిత టెక్నాలజీలలో కొత్త బి.టెక్ ప్రోగ్రామ్‌ను ప్రవేశపెట్టే అవసరాన్ని తెలియజేశారు. సర్టిఫికేట్‌లపై పాఠ్యాంశాల చిత్రాల రూపకల్పనలో సహకరించాలని విద్యాసంస్థలను ఆహ్వానించారు. ఈ అభివృద్ధి చెందుతున్న రంగంలో భారతదేశంలో పెరుగుతున్న అవసరాన్ని ఆయన తెలియచేశారు. ఈ సమావేశంలో, వైస్-ఛాన్సలర్ హోదాలో విశ్వవిద్యాలయం భవిష్యత్తు విద్యా, పరిశోధన దిశలను మార్పిడి చేసుకున్నారు.

అమెరికాలో లోకేష్‌తో భాను ప్రకాష్

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్: రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడం, యువతకు విస్తృత ఉపాధి అవకాశాలను సృష్టించడం లక్ష్యంగా రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ అమెరికాలో పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో ఆయనతో పాటు నగరి నియోజకవర్గ శాసనసభ్యుడు గాలి భాను ప్రకాష్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా భాను ప్రకాష్ మాట్లాడుతూ రాష్ట్రంలో పెట్టుబడులకు పూర్తిగా అనుకూల వాతావరణం నెలకొనిందని, విశాఖపట్నం ఐటీ, డేటా కేంద్రంగా వేగంగా ఎదుగుతోందన్నారు.

గర్భిణులకు భోజనాలు పంపిణీ

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మనపాటి చంటి జ్ఞాపకార్థం మనపాటి శ్రీనివాసరావు దాతృత్వంలో స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మంగళవారం గర్భిణీలకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. జె.వి.వి. ఉపాధ్యక్షులు చెంచు నారాయణ మాట్లాడుతూ దాతగా వ్యవహరించిన మనపాటి శ్రీనివాసరావు, ఆవుల విజయ లక్ష్మీలను అభినందించారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, మనపాటి శ్రీనివాసరావు, రామ మోహన్, పురుషోత్తమ రావు, పవన్, సుబ్బారావు, ప్రభాకర్, రజనీకాంత్,అశోక్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సామూహిక జన్మదినాలు

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : శ్రీ కృష్ణ సేవా సమితి అధ్యక్షుడు, తిరుపతి జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్యామసుందరరావు మయూరి శ్యామ్ యాదవ్ దాతృత్వంతో ఏపీటీడబ్ల్యూఆర్ మినీ గురుకులం (బాలికలు)లో, ప్రతీ నెలా క్రమం తప్పకుండా జరిగే సామూహిక జన్మదినాలను 9 మంది విద్యార్థినుల చేత భారీ కేక్ ను కట్ చేయించి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియ చేశారు. ఈ సందర్భంగా మయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు, క్రీడలు, యోగాల్లో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ కెవి రజిని కుమారి, ఉపాధ్యాయునులు, విద్యార్థునులు పాల్గొన్నారు.

వీఆర్వోల సంఘం ఎన్నిక ఏకగ్రీవం

ప్రజాశక్తి - బుచ్చినాయుడుకండ్రిగ: బుచ్చినాయుడుకండ్రిగ, మండల గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం ఎన్నిక మంగళవారం తహశీల్దార్ కార్యాలయంలో సూళ్లూరుపేట వీఆర్వోల డివిజన్ సెక్రటరీ భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా తేజరేడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా వెంకటేశ్వరరావును, కార్యదర్శిగా మధుబాబును, సంయుక్త కార్యదర్శి హనీఫ్‌ను, కోశాధికారిగా ఆదిలక్ష్మిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా తేజ రెడ్డి మాట్లాడుతూ విఆర్ఓ సమస్యలను అప్పటికప్పుడు పరిష్కరిస్తామని తెలిపారు. వీఆర్వో ఎన్నికల జాబితాను తహశీల్దార్ శ్రీదేవికి అందజేశారు. నూతన కమిటీని వీఆర్వోలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బాలమురళి, మధు, ఈశ్వరయ్య, మురళి తదితరులు పాల్గొన్నారు.

టిడ్కో గృహాలను లబ్ధిదారులకు కేటాయించాలి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: రాష్ట్రవ్యాప్తంగా నిరుపేదలైన ఎస్సీ, ఎస్టీ, బిసి, ముస్లిం మైనార్టీలకు గతంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం లబ్ధిదారుల వద్ద డిపాజిట్ తీసుకొని సంవత్సరాలు గడుస్తున్నా గృహాలు కేటాయించకపోవడం దారుణమని సిపిఐ జిల్లా కార్యదర్శి నాగరాజు తెలిపారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్న లబ్ధిదారులకు టిడ్కో గృహాలను కేటాయించకపోగా బ్యాంకు అధికారులు మాత్రం లబ్ధిదారులను డబ్బులు చెల్లించండి అని వేధించడం, నోటీస్ ఇవ్వడం ఎంతవరకు సమంజసమని అన్నారు. వెంటనే గృహాలను లబ్ధిదారులకు కేటాయించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో టిడ్కో గృహాల లబ్ధిదారులను సమీకరించి పోరాటం చేయవలసి వస్తుందని హెచ్చరించారు. ఈసమావేశంలో సిపిఐ నగర కార్యదర్శి విసి.గోపీనాథ్, నాయకులు కె.మణి, దాసరి చంద్రపాల్గొన్నారు.